# **ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.**

**పత్రికా ప్రకటన.** **తేదీ. 05.09.2025.**

**దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లను స్వయంగా నడుచుకుంటూ పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.**

నిన్న రథం సెంటర్ జమ్మీదొడ్డి మీటింగ్ హాల్ నందు జరిగిన రివ్యూ మీటింగ్ అనంతరం ఈ రోజు ది.**05.09.2025** తేదిన ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ. ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు మరియు ఇతర పోలీస్ అధికారులతో కలిసి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని వినాయక టెంపుల్ వద్ద నుండి ఏర్పాటు చేస్తున్న క్యూలైన్స్ ను స్వయంగా నడుచుకుంటూ పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించడం జరిగింది. అదే విధంగా వాహనాల రాకపోకల వినియోగం కోసం వెస్ట్ బైపాస్ రోడ్డు ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది.

ఈ నేపధ్యంలో నగర పోలీస్ కమీషనర్ గారు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్స్ లలో స్వయంగా నడుచుకుంటూ వెళ్లి ఏ ఏ ప్రదేశాలలో బారిగేటింగ్ చెయ్యాలి, హోల్డింగ్ చేయాలి, హోల్డింగ్ ప్రదేశాల వద్ద భక్తులు లోనికి వెళ్ళడానికి బయటకు రావడానికి ఏర్పాటు చేయు మార్గాల వద్ద చేయు ఏర్పాట్లపై తగు సూచనలు చేశారు. అదేవిధంగా వాహనాల పార్కింగ్ కోసం అనువైన ప్రదేశాలను పరిశీలించడం జరిగింది. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల ప్రజల రాకపోకల కోసం వెస్ట్ బైపాస్ ను ఉపయోగించే విధంగా వెస్ట్ బైపాస్ ఏరియాను పరిశీలించి అధికారులకు పలు సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారితో పాటు పశ్చిమ జోన్ ఇన్ ఛార్జ్ డి.సి.పి. శ్రీ జి.రామకృష్ణ గారు, పశ్చిమ ఏ.సి.పి. శ్రీ దుర్గారావు గారు , ట్రాఫిక్ ఏ.సి.పి.గారు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ గురుప్రకాష్ గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

*** * ***